**Translated version of regional newspaper coverage for Inauguration of "Safe drinking water plant at Dontholaborra Village" under CSR of Paloncha Unit by Nava Bharat Projects Limited a Wholly Owned Subsidiary of Nava Bharat Ventures Limited.**

Nava Bharat Projects Limited, has arranged Safe drinking water plant at Dontholaborra SC Colony Panchayat. Mr. Vanama Venkateswara Rao, MLA Kothagudem graced the inaugural function on 23rd March, 2022 as Chief Guest and expressed immense happiness for the facility provided in the village. Sri Y.Sreenivasa Murthy, Vice President, NBVL gave away the formal letter of handing over the safe drinking water plant to Panchayat Secretary and informed that around Rs.10 lakhs CSR funds have been utilized for installation.

Mr. Vanama Venkateswara Rao in his speech said that he was extremely touched by the good gesture of Nava Bharat aimed at promoting health standards through its CSR programs.

అక్షరం

aksharam telugu daily main 24.3.2022 - 24 Mar 2022 - Page 3

# మౌళిక వసతుల కల్పనలో నవభారత్ యాజమాన్య పనితీరు భేష్"

-దంతెలబోరు ఎస్సి కాలనిలో నవభారత్ వెంచర్స్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్

-కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

-దంతేల బోరు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే :వనమా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ మార్చ్.23/ అక్షరం న్యూస్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ ప్రాంతాల్లోని మారు మూల గ్రామ ప్రజలకు మౌళిక వసతులు కల్పించడంలో నవభారత్ యాజమాన్యం ఎంతో సఫలీకృతం అయిందని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు.పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోరు ఎస్సి కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో నవభారత్ వెంచర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను వనమా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి శారిరంలో 60 శాతం నీరు వుంటుందని వచ్చే రోగాలకు 70 శాతం కలుషితమైన నీరు తాగటం వలననే రోగాలు సంక్రమిస్తాయని, కలుషిత మంచినీటి వలన వచ్చేరోగాలను అధిగ మించటానికి ఈ సురక్షిత మంచినీటి కేంద్రం ఉపయోగపడుతుందని,ఈ మంచి నీటి వినియోగాన్ని గ్రామ పంచాయితీ ప్రజలందరు ఉపయోగించుకోవాలని కోరారు.పాల్వంచలో నవభారత్ కర్మాగారం నెలకొలిపినప్పటి నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మున్సిపాలిటీలో పలు ప్రాంతాలను దాత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నరని, భవిష్యత్తు లో కూడా నవభారత్ యాజమాన్యం మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

**ప్రభుత్వం ద్వారానే ఇసుక ర్యాంప్ లు ప్రారంభం**

తెలంగాణ రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లోఅభివృద్ధి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోరు ప్రాంతంలో ఇసుకర్యాంపును ఎమ్మెల్యే వనమా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణంలో ముఖ్యమైన ఇసుక లేకపోవడం వలన గృహస్థులు అనేక ఇబ్బందులుపడుతున్నారని, ప్రభుత్వం ద్వారానే ఇసుక ర్యాంప్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు.తనపై నమ్మకముంచి, తననునాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ,అభివృద్ధిలో తానెప్పుడూ వెనుకంజ వేసేది లేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, హామీలను దశలవారీగా అమలు చేస్తున్నానని వనమా అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నవభారత్ వైస్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసమూర్తి, డిప్యూటీ జనరల్ మేనేజర్ బాగం రామారావు, సీఎస్ ఆర్ ఇంచార్జ్ ఎమ్. శ్రీనివాస్ రావు, ఎమ్.డి.ఓ రాజేంద్రప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు వనమా రామకృష్ణ, ఎంపిపి మడివి సరస్వతి, ఎంపిటిసి నాగమణి, సర్పంచ్ లు బానోత్ రాజా, తెల్లం అలివేలు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బర్ల రమణ, చౌగాని పాపారావు, పెద్దమ్మగుడి డైరెక్టర్లు చింత నాగరాజు, బేతంశెట్టి విజయ్, కాటారపు లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాథం, మల్లెల మనోహర్, కాల్వ రామారావు, బర్ల లక్ష్మీదేవమ్మ, నవభారత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.